News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :14 | ఖమ్మం | మంగళవారం మార్చి 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా కొమరయ్య, శ్రీపాల్‌రెడ్డి

- కరీంనగర్‌లో మొదటి ప్రాధాన్య ఓట్లతో భాజపా బలపరిచిన అభ్యర్థి విజయం
- నల్గొండ స్థానంలో హెూరాహెూరీ.. పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థిని వరించిన గెలుపు
- సిటింగ్‌లకు చేదు అనుభవం
- పట్టభద్రుల ఎన్నికలో భారీగా చెల్లని ఓట్లు



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానంలో పీఆర్‌టీయూ టీఎస్, మరో చోట భాజపా మద్దతుతో బరిలో దిగిన అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించగాబీ ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో భాజపా మద్దతు పలికిన అభ్యర్థి మల్క కొమరయ్య గెలుపొందారు. ఈ రెండో చోట్లా సిటింగ్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. మరోవైపు ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం ఉదయం 10 గంటల తర్వాతే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ ఇంకా చెల్లిన, చెల్లని ఓట్లను వేరుచేస్తున్నారు. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టనుండడంతో కౌంటింగ్ ఆలస్యం కానుంది. ఈ గ్రాడ్యుయేట్ స్థానంలో భారీగా ఓట్లు చెల్లుబాటు కాకపోవడం గమనార్హం. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగగా..

వివరాలు 2లో..



# మా వాటా తేల్చాకే.. ఏపీ ప్రాజెక్టులకు పర్మిషన్ ఇవ్వండి

### కృష్ణా జలాల్లో తెలంగాణకు 70% వాటా తెలంగాణకు కేటాయించండి

- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్‌లకు అనుమతులివ్వండి
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- గోదావరిపై రాష్ట్ర ప్రాజెక్టులకు శాశ్వత కేటాయింపులు జరపాలని విన్నపం
- ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్లపై ఫిర్యాదు
- సాగునీటి పథకాలకు 50 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణం అందించాలని అభ్యర్థన

వివరాలు 2లో..



## నేటి నుంచి మీనాక్షి సమీక్షలు

లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పనితీరుపై ఆరా



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పనితీరుపై మంగళవారం నుంచి గాంధీభవన్‌లో ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును

వివరాలు 2లో..

## పోసానిపై మరో కేసు నమోదు...



- ఇప్పటికే పోసానిపై ఏపీలో పదుల సంఖ్యలో కేసులు
- ఓబులవారిపల్లె పీఎస్ లో నమోదైన కేసులో ఇటీవలే అరెస్ట్
- టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై చేసిన వ్యాఖ్యలపై తాజాగా పుత్తూరులో కేసు నమోదు

వివరాలు 2లో..

## కృష్ణా ఆయకట్టుకు.. గోదావరి ఆయువు

- రాజీవ్ లింక్ కాలువ ద్వారా వైరా జలాశయంలోకి తరలింపు
- మూడు పంప్‌హౌస్‌లలో కొనసాగుతున్న నీటి ఎత్తిపోతలు



నాగార్జున సాగర్ చివరి ఆయకట్టులో నీరందక ఎండిపోతున్న పొలాలకు గోదావరి జలాలు ఊపిరి పోయనున్నాయి. సీతారామ ఎత్తిపోతల ద్వారా వైరా జలాశయం వైపు గోదావరి జలాలు పరుగులు పెడుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని సాగర్ ఎడమ కాలువ ద్వారా తాగు, సాగునీటి అవసరాలు తీర్చేందుకు సీతారామ ప్రాజెక్టులోని మూడు పంప్‌హౌస్‌ల

వివరాలు 2లో..

## ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం



- లెర్నింగ్ ఎక్సలెన్స్, జీవో 117 రద్దుపై ఎమ్మెల్యేలతో మంత్రి లోకేశ్ సమావేశం
- చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని వెల్లడి
- గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని విమర్శలు

అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఉండవల్లి నివాసంలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ (లీప్), జీవో 117 రద్దు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై కూటమి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ 3 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యావ్యవస్థలో సమూలన ప్రక్షాళన చేసి, దేశంలోనే ఏపీ విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయానికి అనుగుణంగా తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను

వివరాలు 2లో..

త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే...

## పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్



- మంగళగిరి వచ్చిన పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు
- జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ తో భేటీ
- పార్టీలో చేరే విషయంపై చర్చ
- మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలో పార్టీ కండువా కప్పుకునే అవకాశం

వివరాలు 2లో..

## తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం

ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- తెలంగాణలో కాంగ్రెస్ ఇంఛార్జి మారారన్న మహేశ్వర్ రెడ్డి
- ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్య
- డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం

వివరాలు 2లో..




## మండలిలో 'రాజధాని'పై మాటల యుద్ధం

- అమరావతిని శ్మశానమని.. ఐదేళ్లూ ఇక్కడి నుంచే పాలన చేశారు కదా?
- మంత్రి అచ్చెన్నాయుడి ధ్వజం
- తాత్కాలిక నిర్మాణాలు చేసి గొప్పగా చెప్పుకుంటే ఎలా?: ప్రతిపక్ష నేత బొత్స

వివరాలు 2లో..



## అనుమతులు లేని హెూర్డింగులను తొలగించాలి

- హైదరాబాద్‌లోని అక్రమ హెూర్డింగులపై హైడ్రా కమిషనర్ కీలక ఆదేశాలు
- ఆదివారంలోగా యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలన్న హైడ్రా కమిషనర్
- తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టీకరణ

హైదరాబాద్ నగరంలోని అక్రమ హెూర్డింగులపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అనుమతులు లేని ప్రకటనల హెూర్డింగులను తొలగించాలని ఆదేశించారు. అనుమతులు లేని హెూర్డింగులను యాడ్ ఏజెన్సీలే స్వయంగా తొలగించాలని స్పష్టం చేశారు. అనుమతులు లేని హెూర్డింగులను తొలగించేందుకు

వివరాలు 2లో..



## ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి



- ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులకు వెసులుబాటు
- పరీక్ష కేంద్రం లొకేషన్ గుర్తించేలా హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్
- చేతిగడియారాలనూ అనుమతించం
- ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య
- రేపటి నుంచి పరీక్షలు.. హాజరుకానున్న 9.96 లక్షల మంది

'ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఈసారి ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన వర్తించదు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాలు.. అంటే ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను అనుమతిస్తాం.. కాకపోతే ముందుగా వస్తే ఆందోళన లేకుండా రాసుకోవచ్చు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు

వివరాలు 2లో..

# మా వాటా తేల్చాకే..

## ఏపీ ప్రాజెక్టులకు పర్మిషన్ ఇవ్వండి

: "కృష్ణా నదీ పరీవాహకం 70% తెలంగాణలో ఉంటే 30% మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. అందువల్ల కృష్ణా జలాల్లో 70% వాటా తెలంగాణకు కేటాయించండి. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలను తేల్చిన తర్వాతే ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయం తీసుకోండి" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు విన్నవించారు. ఆయన సోమవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఢిల్లీలో కేంద్ర మంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీలను కలిశారు. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందించారు. "కృష్ణా పరీవాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్‌కు 66%, తెలంగాణకు 34% నీటి కేటాయింపులు చేసింది. ఫలితంగా మేం ఏళ్లుగా నష్టపోతూ వస్తున్నాం. ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్... తన కేటాయింపులకు మించిన నీటిని తరలించుకుపోయింది. ఇకపై నీటి తరలింపు జరగకుండా చూడటంతోపాటు కృష్ణా ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయండి. అవసరమైతే అందు కయ్యే మొత్తాన్ని మేమే భరిస్తాం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతులివ్వలేదు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలో ఉన్న అప్పర్‌భద్రకు మాత్రం అనుమతులిచ్చారు" అని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పునర్విభజన చట్టానికి విరుద్ధంగా 'బనకచర్ల'**

ఉమ్మడి రాష్ట్ర పునర్విభజన చట్టానికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జలశక్తి మంత్రి పాటిల్‌కు రేవంత్‌రెడ్డి ఫిర్యాదుచేశారు. ఈ పథకానికి ఏపీ ప్రభుత్వం... కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదని తెలిపారు. ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న ఎపెక్స్ కౌన్సిల్‌లోనూ ఎటువంటి చర్చ జరగలేదని తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడికుంట వాగు, చనాఖా కోర్ట బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం(ఏఐబీపీ) కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని విన్నవించారు. మౌలిక వసతుల అభివృద్ధి కింద తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు 50 ఏళ్ల కాలానికి వడ్డీలేని రుణాలు ఇవ్వాలని అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని కోరారు. సమావేశానంతరం విలేకర్లతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు, వాటికి నీటి కేటాయింపులు, వినియోగంలో సమస్యలపైనే కేంద్రమంత్రితో చర్చించామన్నారు. గోదావరి-మూసీ అనుసంధానంపై ఇటీవలే ప్రధానికి వివరించామని, దానిపై నివేదిక అడిగినప్పుడు తప్పకుండా అందిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జలశక్తి మంత్రికి ఎస్ఎల్‌బీసీ ప్రమాదం గురించి వివరించామన్నారు. సముద్రంలో కలుస్తున్న గోదావరి నీటిని ఉపయోగించుకొనేందుకు చేపడుతున్న 'బనకచర్ల'పై తెలంగాణకు అభ్యంతరాలు అవసరం లేదని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను విలేకరులు ప్రస్తావించగా రేవంత్ స్పందిస్తూ...

"మేం గోదావరి నికర జలాల ఆధారంగా నిర్మిస్తున్న సమ్మక్క-సారక్క, సీతారామ, ఇతర ప్రాజెక్టులకు ఇప్పటివరకు కేటాయింపులే జరగలేదు. సముద్రంలో కలిసే గోదావరి నీటిని వాడుకోవడానికే ప్రాజెక్టులు కడుతున్నామంటున్న ఆంధ్రప్రదేశ్... తెలంగాణ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం పెడుతోంది? మా శాశ్వత ప్రాజెక్టులకు శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే మీకు వరద జలాలు ఉన్నాయా? లేదా? అన్నది తేలుతుంది. అనంతరమే ఏపీ చేపడుతున్న ఇతర ప్రాజెక్టులకు అనుమతివ్వాలి. మరోవైపు... మేం చేపట్టిన సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ నుంచి తుది అనుమతులు రాలేదు. వాటి విషయంలో ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం పెట్టింది. దానివల్లే మేం పదేపదే సీడబ్ల్యూసీ వద్దకు వచ్చి వాటిపై విన్నవించాల్సి వస్తోంది. గోదావరి వరద జలాలను బనకచర్ల ద్వారా కృష్ణాబేసిన్‌కు తరలిస్తామంటున్న ఆంధ్రప్రదేశ్ మా నికరజలాల ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం పెడుతోంది? మా ప్రాజెక్టులు పూర్తయి, ఆయకట్టు స్థిరీకరణ జరగకముందే ఆంధ్రప్రదేశ్ టెయిల్‌ఎండ్‌లో వరద జలాల ఆధారంగా కట్టుకున్న ప్రాజెక్టులకు ఆయకట్టు స్థిరీకరణ జరిగితే నీటికేటాయింపుల సందర్భం వచ్చినప్పుడు పూర్తయిన ప్రాజెక్టుల ఆయకట్టుకే తొలుత కేటాయింపులు జరుపుతామంటారు. అందుకే గోదావరిపై వరదజలాల లెక్క తేలిన తర్వాత... వారు ఏం నిర్మిస్తున్నారన్న దానిపై ఏపీ డీపీఆర్ ఇస్తే జీఆర్ఎంబీలో చర్చించి వాటిపై అభ్యంతరం ఉందా? లేదా? అన్నది చెబుతాం. మేం శాశ్వతంగా నికరజలాలపై కడుతున్న ప్రాజెక్టులపై అభ్యంతరం వ్యక్తంచేస్తున్న ఆంధ్రప్రదేశ్ తొలుత వాటిని ఉపసంహరించుకోవాలి. ఎన్డీయేలో వాళ్లు భాగస్వాములుగా ఉన్నందున మా ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇప్పించేందుకు సహకరించాలి.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా కొమరయ్య, శ్రీపాల్‌రెడ్డి

- మొదటి పేజి తరువాయి

సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో, నల్గొండ జిల్లాలోని ఆర్జాలబావిలో కౌంటింగ్ జరిగింది. భాజపా బలపరిచిన అభ్యర్థులు మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేయగా, కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి మాత్రమే పోటీ చేసింది.

**5,777 ఓట్ల ఆధిక్యంతో..**

ఉమ్మడి కరీంనగర్-మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీగా భాజపా బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య పీఆర్టీయూ(టీఎస్) అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డిపై 5,777 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొత్తం 15 మంది అభ్యర్థులు ఈ స్థానంలో పోటీపడగా తొలి ప్రాధాన్య ఓట్లతోనే కొమరయ్య విజయాన్ని అందుకున్నారు. సిటింగ్ ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన కూర రఘోత్తంరెడ్డి కేవలం 428 ఓట్లు మాత్రమే సాధించారు. మొత్తంగా ఈ స్థానంలో 25,041 ఓట్లు పోలవగా 24,144 చెల్లుబాటయ్యాయి. 897 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. పోలైన ఓట్లలో 50 శాతానికి మించి(12,074) ఓట్లు విజేతకు రావాల్సి ఉండగా కొమరయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి గెలుపొందిన అభ్యర్థికి ధ్రువీకరణ పత్రాన్ని అందించారు.

**ఎవరికి ఎన్ని ఓట్లంటే..**

కొమరయ్య 12,959, వంగ మహేందర్‌రెడ్డి 7,182, వై.అశోక్‌కుమార్ 2,621, కూర రఘోత్తమ్‌రెడ్డి 428, తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి 320, యాటకారి సాయన్న 293, మామిడి సుధాకర్‌రెడ్డి 153, ఎల్.సుహాసిని 78, గవ్వల లక్ష్మి 41, ముత్తారం నర్సింహస్వామి 31, కంటె సాయన్న 12, జగ్గు మల్లారెడ్డి 10, సిలివేరి శ్రీకాంత్ 7, చాలిక చంద్రశేఖర్ 6, వేముల విక్రమ్‌రెడ్డి 3 ఓట్లు సాధించారు.

**ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టి..**

ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక హోరాహోరీగా సాగింది. పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుపొందారు. యూటీఎఫ్‌నకు చెందిన సిటింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రెండో స్థానంలో నిలిచారు. గెలుపు కోసం 11,281(50శాతం) ఓట్లు సాధించాల్సి ఉండగా మొదటి ప్రాధాన్య ఓట్లలో అత్యధికంగా పింగిళి శ్రీపాల్‌రెడ్డికి(పీఆర్టీయూటీఎస్) 6,035 ఓట్లు వచ్చాయి. గెలుపునకు అవసరమైన వాటికంటే 5,246 తక్కువగా వచ్చాయి. దీంతో రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపు మొదలుపెట్టి దిగువ నుంచి ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో శ్రీపాల్‌రెడ్డికి 13,969 ఓట్లు లభించడంతో ఆయనను విజేతగా ప్రకటించారు. మొత్తం ఓట్లలో చెల్లనివి 494 ఉన్నాయి. ఈ ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. మొత్తం 25,797 ఓట్లకు 24,135 ఓట్లు పోలయ్యాయని, వాటికి సంబంధించిన ఫలితాలనే వెల్లడిస్తామని ఆర్వో, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రకటించడం చర్చనీయాంశమైంది. పోలింగ్ జరిగిన తర్వాత అధికారికంగా మొత్తం 24,139 ఓట్లు పోలయ్యాయని వెల్లడించడమే కాకుండా సోమవారం లెక్కింపు సమయంలోనూ ఈ సంఖ్యనే ప్రకటించారు. మధ్యాహ్నం మొదటి రౌండ్ ఫలితాలు ప్రకటించే సమయానికి నాలుగు ఓట్లను తగ్గించడంపై ఆమె స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయమై విలేకరులు ప్రశ్నించగా.. సమాధానాన్ని దాటవేశారు. 24,135 ఓట్లే ప్రామాణికమంటూ తేల్చారు. ఇందులో చెల్లని ఓట్లు 494 పోనూ మొత్తం 23,641 ఓట్లుగా తేల్చారు.

మొదటి ప్రాధాన్యంలో ఎవరికెన్ని ఓట్లు వచ్చాయంటే..

పింగిళి శ్రీపాల్‌రెడ్డి(పీఆర్టీయూటీఎస్) 6,035, అలుగుబెల్లి నర్సిరెడ్డి(యూటీఎఫ్) 4,820, గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి(టీపీఆర్టీయూ) 4,437, పూల రవీందర్(బీసీ జేఏసీ, ఎస్టీయూ) 3,115, పులి సరోత్తంరెడ్డి(భాజపా) 2,289, సుందర్‌రాజ్ యాదవ్ 2,040, వెంకటస్వామి 421, బాబూరావు 128, శంకర్ 113, చంద్రమోహన్ 100, రాజేశ్ 36, కైలాసం 26, గోపాల్‌రెడ్డి 24, స్వాతి 19, వెంకటేశ్వర్లు 15, పురుషోత్తంరెడ్డి 11, రాజు 7, సాయన్న 4, చంద్రశేఖర్ 1 ఓటు సాధించారు.

# నేటి నుంచి మీనాక్షి సమీక్షలు

తెలుసుకునే లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం మెదక్, మల్కాజిగిరిబీ బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో పార్టీ నేతలందరితో ఆమె సమీక్షించనున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని పీసీసీ ఇప్పటికే ఆహ్వానాలు పంపింది. ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత మీనాక్షి నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో నేతలంతా వీటికి ప్రాధాన్యమిస్తున్నారు. ప్రధానంగా ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. వీటి కోసం కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరించేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.

**సామాజిక వర్గాలవారీగా..**

ఇటీవల ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలిపినందున ఆ మేరకు ఇకముందు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ కూడా ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగుతోంది. తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండు వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తేలుతుంది. మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని తెలుస్తోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు కూడా ఈ నెల 20లోగా పూర్తవుతుందని పార్టీ వర్గాల అంచనా. నామినేటెడ్ పదవుల్లో మిగిలిన వాటిని భర్తీ చేయడానికి జిల్లాలవారీగా ఈ నెల 10లోగా అర్హులను గుర్తించాలని ఇన్‌ఛార్జి మంత్రులకు పీసీసీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. ఇన్‌ఛార్జి మంత్రులు ఆ వివరాలు సేకరిస్తున్నారు. సమీక్ష సమావేశాల్లో నేతల పనితీరుపై కొత్త ఇన్‌ఛార్జి వివరాలు అడుగుతారని సమాచారం. పైరవీలు చేయించుకునేవారిని కాకుండా క్షేత్రస్థాయిలో ఎవరు గట్టిగా పనిచేస్తున్నారనేది కూడా తానే స్వయంగా తెలుసుకుంటానని మీనాక్షి చెప్పినట్లు సమాచారం. అందుకే సమీక్షలతో ఆమె రాష్ట్రంలో పని ప్రారంభిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మండలిలో 'రాజధాని'పై మాటల యుద్ధం

ఒక వ్యక్తి (జగన్‌ను ఉద్దేశించి పరోక్షంగా) కావాలనే అమరావతిని విధ్వంసం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. పార్టీలో సీనియర్ నేతగా ఆయన్ను మీరు ఎందుకు ఆపలేకపోయారని బొత్స సత్యనారాయణను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోమవారం మండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా గత ప్రభుత్వం అమరావతి విధ్వంసానికి పాల్పడిన తీరుపై మంత్రి వివరించారు. ఈ అంశం అధికార.. ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'అమరావతిని శ్మశానం అని వ్యాఖ్యానించి ఐదేళ్లు ఇక్కడే ఎలా ఉన్నారు? వైకాపా ఇదే శాసన సభ.. మండలి భవనాల్లో సమావేశాలు నిర్వహించింది. మేం కట్టిన సచివాలయంలోనే క్యాబినెట్ సమావేశాలు జరిపి.. పాలన చేయలేదా? అలాంటి భవనాలను శ్మశానం అని వ్యాఖ్యానించడంపైనే మేం అభ్యంతరం తెలుపుతున్నాం. ఒక సామాజికవర్గం కోసమే చంద్రబాబు ఇక్కడ రాజధాని ఏర్పాటు చేశారని మొదటి నుంచి వైకాపా ఆరోపిస్తోంది. అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో ఉంటుందన్న ఉద్దేశంతో ఈ ప్రాంతాన్ని రాజధానిగా ప్రతిపాదించాం. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి (జగన్‌ను ఉద్దేశించి) తనకు ఎలాంటి అభ్యంతరమూ లేదని.. ఇప్పుడున్న భూమి సరిపోదని.. రాజధాని కోసం మరికొంత అవసరమని అనలేదా? అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులని చెప్పి గత ఐదేళ్లలో అమరావతి విధ్వంసానికి పాల్పడ్డారు. సచివాలయ భవనం, హైకోర్టు నిర్మాణానికి వేసిన పునాదులను ఐదేళ్లూ నీటిలో ముంచేశారు. ఆ నీటికి ఇంకా తోడుతూనే ఉన్నాం. ఒక వ్యక్తి కావాలనే ఇదంతా చేస్తున్నప్పుడు సీనియర్ నేతగా మీరు ఎందుకు చెప్పలేదని మేం బాధ పడుతున్నాం. పరోక్షంగా మీరు కూడా జగన్ చేసింది తప్పు అని మాట్లాడారు. కానీ ఒక్కరు కూడా ధైర్యం చేసి ఎందుకు చెప్పలేదు' అని ప్రశ్నించారు. అమరావతిలోని భూములను పరిశీలన చేసి, భవనాల నిర్మాణం చేపట్టామన్నారు. 'వాటి ధర ఎక్కువ అన్నట్లు ప్రతిపక్ష నేత బొత్స మాట్లాడుతున్నారు. ఆయనకు మాపై ఎలా తప్పు చూపాలన్నదే ఆలోచన. అమరావతిలో నిర్మించింది తాత్కాలిక అసెంబ్లీ, మండలి, సెక్రటేరియట్ అని మేం అనలేదు. పూర్తి స్థాయి భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు వాటిని వాడుకుంటామని చెప్పాం' అని అచ్చెన్నాయుడు వివరించారు.

**ఆ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా**

అమరావతిని శ్మశానం అని చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. చర్చలో జోక్యం చేసుకుని మాట్లాడుతూ.. 'అమరావతి నిర్మాణానికి రూ.1.19 లక్షల కోట్లతో పనులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించారు. మూడేళ్లు ఖాళీగా ఉండి.. ఆ తర్వాత రూ.6 వేల కోట్లను మాత్రమే తెదేపా ప్రభుత్వం ఖర్చు చేసింది. ఆ పనులను చూసేందుకు రావాలని అధికారులు చెబితే.. అక్కడ చూడటానికి ఏముంది.. శ్మశానంలా తయారు చేశారని అన్నా. మూడు రాజధానులు అనేది మా ప్రభుత్వ విధానం. అప్పుడు పార్టీ ఒక నిర్ణయం తీసుకుంది. అమరావతిని శాసన రాజధానిగా అభివృద్ధి చేయాలన్నది మా నిర్ణయం. ఆ మేరకు అప్పట్లో ప్రకటన చేశాం. మేం అక్రమ నిర్మాణాలను మాత్రమే కూల్చాం. తాత్కాలికంగా అద్దె ఇల్లు తీసుకున్నట్లు.. తాత్కాలిక నిర్మాణాలు చేసి వాటినే గొప్పగా చెప్పుకుంటే ఎలా? ఈ రోజు సమావేశాలు జరుగుతున్న భవనాలు.. తాత్కాలికమైనవే కదా? వాటి కోసం చదరపు అడుగుకు అప్పట్లో రూ.10,500 ఖర్చు చేశారు' అని తెలిపారు.

**శ్మశానంలో క్యాబినెట్ భేటీలా..**

అమరావతిని శ్మశానం అన్న వ్యాఖ్యలకు కట్టుబడినట్లు బొత్స పేర్కొనడంపై మండలిలో చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ తీవ్రంగా స్పందించారు. 'అమరావతిని శ్మశానం అంటున్నారు. మీరేమైనా కాటికాపరా? అమరావతిలో ఉన్న భవనాల్లో క్యాబినెట్ సమావేశాలు జరిపారు. అంటే.. మీరు శ్మశానంలో సమావేశాలు జరిపారా? శ్మశానంతో అమరావతిని పోల్చి.. ఐదేళ్లూ అక్కడే కూర్చున్నారు' అని బొత్సపై ఎదురుదాడికి దిగారు.

## త్వరలో జనసేనలోకి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే...

## పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తన కుటుంబ సభ్యులతో సహా జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. పెండెం దొరబాబు, ఆయన కుటుంబ సభ్యులు ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. జనసేన పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నానని పెండెం దొరబాబు చెప్పగా, పవన్ కల్యాణ్ అందుకు ఆమోదం తెలిపారు. ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ సభలో దొరబాబు జనసేన కండువా కప్పుకుంటారని తెలుస్తోంది. పెండెం దొరబాబు 1999లో బీజేపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999 ఎన్నికల్లో ఓటమిపాలైన ఆయన... 2004 ఎన్నికల్లో గెలుపొందారు. 2009లో బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చారు. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైసీపీలోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే 2024 ఎన్నికల్లో దొరబాబుకు వైసీపీ టికెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో వంగా గీతకు టికెట్ ఇవ్వగా... ఆమె పవన్ కల్యాణ్ చేతిలో ఓడిపోయారు.

## పోసానిపై మరో కేసు నమోదు...

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఏపీలో మరో కేసు నమోదైంది. ఈసారి చిత్తూరు జిల్లా పుత్తూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోసానిపై ఏపీలో ఇప్పటికే 11 వరకు కేసులు ఉన్నాయి. ఓబులవారిపల్లె పీఎస్ లో నమోదైన కేసులో రాయచోటి పోలీసులు ఇటీవలే అరెస్ట్ చేశారు. ఈ విచారణ కొనసాగుతుండగానే, పీటీ వారెంట్ పై నరసరావుపేట పోలీసులు పోసానిని అదుపులోకి తీసుకుని నేడు కోర్టులో ప్రవేశపెట్టారు. చంద్రబాబు, పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో కోర్టు పోసానికి 10 రోజుల రిమాండ్ విధించింది. దాంతో అతడిని గుంటూరు జైలుకు తరలించారు. ఈ క్రమంలో పుత్తూరులో కొత్త కేసు నమోదైంది. అటు, పోసానిని అరెస్ట్ చేసేందుకు ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీసులు సిద్ధంగా ఉన్నారు.

## అనుమతులు లేని హోర్డింగులను తొలగించాలి

- మొదటి పేజి తరువాయి

వచ్చే ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్లు యాడ్ ఏజెన్సీలకు తేల్చి చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించి ఏర్పాటు చేసిన హోర్డింగులను ఆ తర్వాత హైడ్రా తొలగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ హోర్డింగుల తొలగింపులో ఎలాంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి మార్పు ఖాయం

తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మారారని, ఇక మారేది ముఖ్యమంత్రేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఇంఛార్జిగా రాహుల్ గాంధీ టీమ్ నుండి పెట్టినట్లు చెప్పారు.ముఖ్యమంత్రి మార్పు మిషన్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించినట్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మార్పు కోసం ఆమె కిందిస్థాయి నుండి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. రాబోయే డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని జోస్యం చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే తాను మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి ఇటీవల వనపర్తి సభలో అన్నారని, కానీ ఆయనకు ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే ఢిల్లీ నుండి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం అవసరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాడి తప్పిందని, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని ఆయన అన్నారు. ఏ మంత్రి కూడా ముఖ్యమంత్రిని ఖాతరు చేయడం లేదని విమర్శించారు.

## ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

నెం.1గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, తద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించవచ్చని తెలిపారు. విద్యావ్యవస్థ కోట్లాదిమంది జీవితాలపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. యువగళం పాదయాత్ర చేస్తున్న సమయంలో జీవో 117 దుష్ఫలితాల గురించి అనేక మంది నాయకులు తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. వారంతా ప్రైవేటు స్కూళ్ల వైపు మళ్లారని తెలిపారు. గత పాలకుల వైఫల్యాన్ని అసర్ నివేదిక తేటతెల్లం చేసిందని చెప్పారు.

**జాతీయ సగటు కంటే క్షీణత**

ASER 2024 నివేదిక FLN నైపుణ్యాలలో క్షీణతను తెలియజేస్తుంది. 8వ తరగతి విద్యార్థుల్లో 55% మంది విద్యార్థులు కనీసం భాగహారం చేయలేకపోతున్నారు. 10వ తరగతిలో గ్రేడ్-3 విద్యార్థుల్లో 9 మందికి ప్రాథమిక సంఖ్యా నైపుణ్యాలు కూడా లేవు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (PGI) 2021-22 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ విద్య శిక్షణ డొమైన్‌లో 60 పాయింట్లు సాధించింది. ఇది పెద్ద రాష్ట్రాల సగటు 66 కంటే తక్కువ.

**గత ప్రభుత్వ పొరపాటును సరిదిద్దేందుకే జీవో 117రద్దు**

గత ప్రభుత్వం చేసిన పొరపాటును సరిదిద్దేందుకు జీవో 117ను రద్దు చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. పాఠశాల విద్యలో ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కూల్ బ్యాగ్స్, గుడ్లు, చిక్కీలకు రూ.4,300 కోట్లకు పైగా బకాయిలు పెట్టారు. ఎటువంటి ముందస్తు వ్యూహం లేకుండా సీబీసీబీఎస్ఈ, ఐబీల పేరుతో హడావిడి చేశారు. సీబీఎస్ఈ విధానం ప్రవేశపెట్టిన పాఠశాలల విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహిస్తే 90 శాతం మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఐబీ నివేదిక పేరుతోనే రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారు.

## ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి

- మొదటి పేజి తరువాయి

ముందుగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలి' అని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సూచించారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఈనెల 5న ప్రారంభం కానున్న నేపథ్యంలో బోర్డు కార్యాలయంలో సోమవారం పరీక్షల విభాగం కంట్రోలర్ జయప్రద బాయి, సంయుక్త కార్యదర్శులు భీమ్‌సింగ్, మోహన్, జ్యోత్స్న తదితరులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్యలో ఓఎంఆర్ పత్రాన్ని విద్యార్థులు పూర్తి చేయాలని, ఎవరికి వారు తమకిచ్చిన పత్రంపై తమ వివరాలే ఉన్నాయా? లేవా? అని సరిచూసుకోవాలన్నారు.

## కృష్ణా ఆయకట్టుకు.. గోదావరి ఆయువు

- మొదటి పేజి తరువాయి

ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారు. గత నెల 27న భద్రాద్రి జిల్లాలోని బీజీ కొత్తూర్ వద్ద ఉన్న మొదటి పంప్‌హౌస్ నుంచి ఎత్తిపోత ప్రారంభం కాగా ఆదివారం రాత్రికి ములకలపల్లి మండలం పూసుగూడెంలోని రెండో పంప్‌హౌస్‌కు గోదావరి జలాలు చేరుకున్నాయి. అక్కడి నుంచి సోమవారం రాత్రికి కమలాపురంలోని మూడో పంప్‌హౌస్‌కు చేరాయి. ఈ నీటిని జూలూరుపాడు వద్ద ప్రధాన కాలువ నుంచి రాజీవ్ లింక్ కాలువ ద్వారా వైరా జలాశయంలోకి మళ్లించనున్నారు. సీతారామ ప్రధాన కాలువ పనులు ఆలస్యం కావడంతో గోదావరి నీటిని సాగర్ ఎడమ కాలువకు మళ్లించడానికి గతేడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.96 కోట్లతో రాజీవ్ అనుసంధాన కాలువను నిర్మించింది. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాల్వ 100.22 కి.మీ. నుంచి నిర్మించారు. 8.60 కి.మీ. పొడవున్న ఈ కాలువ సాగర్ ఎడమ కాలువకు 52.29 కి.మీ. వద్ద అనుసంధానమవుతుంది. వైరా, లంకసాగర్ ఇతర చిన్న జలాశయాల్లోకి దీని ద్వారా గోదావరి జలాలు చేరతాయి. ఏటా కృష్ణా నీరు అందక సాగర్ కాలువ చివరి ఆయకట్టులో సాగు కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో 9 మీటర్ల వెడల్పుతో నిర్మించిన రాజీవ్ లింక్ కాలువ ద్వారా ఇకపై నీటిని అందించనున్నారు. వందేళ్ల క్రితం 2.52 టీఎంసీల సామర్థ్యంతో వైరా రిజర్వాయర్ నిర్మించారు. సాగుతోపాటు తాగునీటికి కూడా ఈ జలాశయం కీలకంగా మారింది. సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టు, మిషన్ భగీరథ ద్వారా వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో 450కుపైగా గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఏటా వేసవిలో ఈ జలాశయ నీటి మట్టం పడిపోతున్న క్రమంలో గోదావరి జలాలతో నింపడం ద్వారా ఇకపై సాగు, తాగునీటి ఇక్కట్లు తొలగిపోయినట్లేనని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వలిగొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ .

● బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 3. భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ ,మీడియాతో మాట్లాడుతూ. తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని,అదే విధంగా రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, వలిగొండ మండలంలోని గొలుసు కట్టు చెరువులను నింపాలని,అదేవిధంగా బోరు బావులు ఎండిపోయినందున రైతు పొలాలు ఎండిపోతున్నందుకు వ్యవసాయశాఖ అధికారులు పర్యటించి, వలిగొండ మండలం ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే ఆదుకోవాలని ,ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో నీటి తొట్లు ఏర్పాటుచేసి మూగజీవుల దాహం తీర్చి కాపాడాలని మాట్లాడినారు.


## రైతు భరోసాను వెంటనే అందించాలనీ డిమాండ్ ...

● బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి,వర్కట్పల్లి గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 3. మీడియాతో మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి అన్నారు. సోమవారం వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పెల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ.12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్



మార్చ్ (సీ కే న్యూస్) చేగుంట :చేగుంట సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన జలల్ పూర్ శంకర్ కూతురు వివాహానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్,దాసోజ్ కృష్ణ మూర్తి,జనార్ధన్ గౌడ్,మ్యాకల నాగరాజు,తలారి లింగం,సోమ సత్యనారాయణ,బుజెందర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మిర్చి రైతాంగానికి మద్దతు ధర కల్పించాలి...

### క్వింటాకు 30.000/- రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలి..

### బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ నిరసనలు..

### నిరసనలకు పిలుపునిచ్చిన రావులపల్లి, మానే..





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా మిర్చి ఆధారిత రైతాంగం ఎక్కువ గా ఉండి ఆరుగాలం కష్టపడ్డ రైతుకి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని క్వింటా మిర్చికి మద్దతు ధర కనీసం 30 వేలు ఇవ్వాలని రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని చర్ల దుమ్ముగూడెం భద్రాచలం మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపునిచ్చారు..

# కాంగ్రెస్ బ్రాండ్ 'పొదెం'కు ఎం.ఎల్.సి ఇవ్వాల్సిందే.

● 'పొదెం'తోనే పార్టీకి శ్రీరామరక్ష.
● కాంగ్రెస్ కంచుకోట 'పొదెం'.
● పార్టీ అధిష్టానం ఆలోచించి నిర్ణయించాలి.
● చింతిరాల రవికుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,కష్టకాలంలో కాంగ్రెస్ కు ప్రాణం పోసి, తెలంగాణలో కాంగ్రెస్ పునర్జీవానికి నాంది పలికి, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచి, అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటే ఎలా ఉండాలో...? చూపించిన రాజకీయ దురంధరులు, కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ, గిరిజన నేత భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య గారికి తప్పకుండా ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించాలని, తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పార్టీ లో మనోధైర్యాన్ని కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని, పలుదపాలు ఎమ్మెల్యేగా చేసి, మచ్చలేని నేతగా, గిరిజన ప్రాంత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రగతికి 'పొదెం' చేసిన సేవలు మరువ లేనివన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వలవేసి, అనేకమందిని లాక్కొని పోయినా, పొదెంకు ఆ సమయంలో ఆఫర్ల మీద ఆఫర్లు ఇచ్చినా...? హోదాలు, నగలు, వజ్ర వైడూర్యాలు, కోట్లాది రూపాయల నగదును తృణప్రాయంగా తోసిపుచ్చి రాజకీయ విలువలేంటో సమాజానికి చాటిన ఆదర్శ నేత 'పొదెం' అన్నారు.

గెలుపోటముల తో సంబంధం లేకుండా, కార్యకర్తల ను అంటిపెట్టుకొని, కాంగ్రెస్ తోనే నా జీవితం అంటూ ముందుకు సాగుతున్న...'పొదెం' లాంటి నికార్సైన కాంగ్రెస్ నేతను కాంగ్రెస్ అధిష్టానం తప్పకుండా గుర్తించాలని, ఎమ్మెల్సీ పదవితో గౌరవించాలని, కాంగ్రెస్ తీసుకునే ఈ చక్కని నిర్ణయం, అదే చక్కని సందేశంగా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వర్లు, శీలం రామ్మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ చితిరాల సుధీర్,అసంబ్లీ ప్రెసిడెంట్ యడారి. ప్రదీప్, వాసిరెడ్డి.సాంబ శివరావు, కే. వరుణ్,శ్యామ్ రాంప్రసాద్, కొత్తగూడెం టీ.పి.సి.సి మెంబెర్ జె బి.శౌ్, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లడి నర్సింహారవు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు జె. రాజశేఖర్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీఖాన్, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ మహానిద్దిన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పౌల్, సుజాత నగర్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 03,సోమవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.
ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, తాసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ తెల్లం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 03,భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు దుమ్ముగూడెం మండలం, లక్ష్మీనగరం గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీ దాసాంజనేయ ఆలయ పూజారి ఆరుట్ల రాజగోపాలాచార్యులు గాయాలు పాలయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా వారి భౌతికకాయాన్ని ఏరియా ఆసుపత్రి పోస్టుమార్టం రూమ్ నందు సందర్శించి, డాక్టర్లతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.
అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...

# హత్య కేసును చేదించిన పోలీసులు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,మణుగూరు మండలంలో ఇటీవల జరిగిన దారుణ హత్య కేసును మణుగూరు పోలీసులు చేదించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుర్గా ఇన్ఫ్రా కంపెనీ కార్మికుడు ముని ప్రసాద్ విశ్వకర్మ (32), పార్మర్ వినోద్ సింగ్ లు ఇద్దరు కలిసి మద్యం సేవించారు.అనంతరం మధ్య మత్తులో ఇద్దరు మిత్రుల మధ్య ఘర్షణ వివాదం హత్యకు దారితీసిందని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి తెలిపారు. హంతకుడు గుజరాత్ కు చెందిన పార్మర్ వినోద్ సింగ్ గా గుర్తించామని డి.ఎస్.పి వెల్లడించారు. కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తామన్నారు. ఈ సమావేశంలోసిఐ సతీష్ కుమార్, ఎస్సైలు, మెడ ప్రసాద్ రంజిత్ , పాల్గొన్నారు.

## భద్రాద్రి లో సాంస్కృతిక సేవ రంగాలలో సేవ చేస్తున్న వారికి అవార్డులు..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,భద్రాద్రి అహోబిలం మఠంనందు ఈ నెల 9 వ తేదిన ఆదివారం జరుగ బోవు అవార్డ్స్ కార్యక్రమం వివరాలు సాంస్కృతిక సేవరంగాల లో విశేష ప్రతిభ కనబరిచిన చిన్నారులకు భద్రాద్రి సేవ తత్పరులకు లిట్టిల్ చాంప్స్ అకాడమీ ఒంగోలు వారు అవార్డ్స్ ప్రముఖుల చేతుల మీదుగా అందించనున్నారు అని అకాడమీ అధ్యక్షుడు భుచ్చేశ్వర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి సహకరించి న హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మరియు అహోబిలం మట్టం ఆధ్యాత్మిక గురువు బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమము చిన్నారుల కూచిపూడి నృత్యాలు మరియు తెలుగు ఉపాధ్యాయురాలు ఆకివీటి సరోజ ప్రవచనం ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు. అదే విధంగా నాట్యం అభినయించిన ప్రతి ఒక్కరికి మెమెంటో ప్రశంసాపత్రం ప్రముఖులకు జాతీయ సేవ పురస్కారాలు అందిస్తున్నామని తెలియచేశారు. భద్రాద్రి వాసులు ఆదివారం జరిగ బోవు కార్యక్రమం సాయంత్రం 4.00 గంటల నుండి 7.30 వరకు జరిగే సంస్కృతిక కార్యక్రమములను తిలకించవలసి నదిగా నిర్వాకులు తెలియచేశారు.

# త్రాసుపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ భార్గవ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,గత నాలుగు రోజులుగా పినపాక మండలం ఉప్పాక ప్రాథమికోన్నత పాఠశాల దగ్గరలో గల పురాతన బావిలో పడి ఉన్న గోధుమ త్రాసు పామును, ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన స్నేక్యాచార్ భార్గవ్ పట్టుకున్నారు. సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణరావు సోషల్ మీడియా వేదికగా ఇచ్చిన సమాచారం మేరకు, పినపాక మండల పంచాయతీ అధికారులు ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని స్నేక్ క్యాచర్ భార్గవ్ సహాయంతో పామును బయటకు తీసే విధంగా చర్యలు తీసుకున్నారు. భార్గవ్ మాట్లాడుతూ.. అంతరించిపోయే ప్రాణుల జాబితాలో గోధుమ త్రాసు సైతం ఉందని, వన్యప్రాణులకు ఎటువంటి హాని కలిగించొద్దని, ఇక్కడ ఏ ఇబ్బంది కలిగిన తనకు సమాచారం అందిస్తే తప్పకుండా వచ్చి సహాయం అందిస్తానని భార్గవ్ తెలిపారు. కార్యక్రమంలో పినపాక ఎంపీఓ కే.వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయ అందజేసిన సేవా దాత శ్రీకాంత్



మార్చ్ 04 ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల%శీ% గొల్లపల్లి గ్రామానికి చెందిన చెంది కృష్ణ మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రేజరర్ బాల్ రెడ్డి ఎస్టి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ నాయకులు భిక్షపతి వెంకట్ రెడ్డి, శ్రీను, గణేష్ , చెంది లక్ష్మణ్ , చెంది రామ్ , వెంకటేష్ ,సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
4 మార్చి 2025
cknews7484@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మేస్త్రీలదే కీలక పాత్ర..
- ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 03,** కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగిన కార్యక్రమం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇండ్ల నిర్మాణం లో మేస్త్రీలదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) వారి ఆధ్వర్యం లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు. పేదలకు తక్కువ ఖర్చుతో పటిష్ఠంగా, పూర్తి భద్రతతో ఇండ్లు ఎలా నిర్మించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలని సూచించారు. ప్రభుత్వం అందజేసే రూ. 5లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా నాలుగు దశల్లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు, రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష 25 వేల రూపాయలు, మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు మరియు నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేదలకు నిర్మించే ఇండ్లను నాణ్యంగా మరియు దృఢంగా నిర్మించాలన్నారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమం లో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, మ్యాక్ అధికారిని హెప్సిబా , ఇన్స్ట్రక్టర్ కరుణాకర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 3లక్షల సొంత నిధులతో కాల్వ మరమ్మతులుచేపట్టిన.

మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి.





**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని భీమలింగం కత్వ నుండి ప్రొద్దుటూరు, ఎదుల్లగూడెం,నాతాళ్ల గూడెం,అక్కంపల్లి, వలిగొండ,మల్లేపల్లి, వెల్వర్తి,ఏం తుర్కపల్లి,ముద్దాపురం గ్రామాల మీదుగా చివరి ఆయకట్టు భూముల వరకు నీళ్లు రాక వరి వంటలు ఎండిపోతున్నాయని, మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సొంతంగా 3 లక్షల నిధులు వేచించానని అలాగే ఇక్కడ ఉన్న రైతుల సహకారంతో హిటాచితో కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును మొక్కలను పూడికను తొలగిస్తున్నామని పేర్కొన్నారు ముద్దాపురం పరిసర ప్రాంత రైతులకు సాగు నీళ్లు రాకపోవడంతో సుమారుగా 1000 ఎకరాలు చివరి దశలో వరి పంట ఎండిపోతుండడంతో, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు,ప్రస్తుతం ఎండల తీవ్రత కూడా పెరగడంతో నీటి తడులు చాలడం లేదని ఎకరాకు రూ 20వేల వరకు పెట్టుబడి పెట్టామని పంట దక్కే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు సంబంధిత అధికారులు రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు, ఆయన వెంట పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి ఎర్ర బుచ్చిరెడ్డి సోలిపురం లింగారెడ్డి ఎర్ర లింగారెడ్డి కొత్త వెంకటేశం ఎడ్ల జాన్ రెడ్డి సత్తిరెడ్డి రఘుపాల్ రెడ్డి దుర్గ యాదిమల్లు రైతులు ఉన్నారు.

# రైతు భరోసాను వెంటనే అందించాలనీ డిమాండ్ ...

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 3.** మీడియాతో మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు రెండు విడతల్లో ఇస్తామని గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా,ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ అన్నారు. సోమవారం వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఎకరానికి రూ. 12 వేలు మాత్రమే రెండు విడతల్లో ఇస్తామని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ప్రకటించిందని అన్నారు. ఈ మేరకు రైతు భరోసాను గత జనవరి 26 తేదీన మొదటి విడత డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిందన్నారు. జనవరి 26వ తేదీ దాటి మార్చి మూడో తేదీ వచ్చినా.. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులు జమ చేయలేదని ఆరోపించారు. పెట్టుబడి సహాయం కింద అందించే ఈ డబ్బులు అందక ఎంతో మంది నిరుపేద రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా నిధులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

# సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు



**సి కె న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం గ్రామం వద్ద గల దుమ్ముగూడెం ఆనకట్ట ను

అశ్వాపురం మండలంలో బిజీ కొత్తూరు గ్రామం వద్ద గల సీతారామ ప్రాజెక్ట్ పంపు హౌస్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ,శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉందన్నారు. తెలంగాణకు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రి ని కలిసేందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ కి వెళ్ళారన్నారు, దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ ల నుండీ గోదావరి జలాలను. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయనైనది,రేపటికి గొదావరి జలాలు వైరా రిజర్వాయర్ కు చేరుతాయని అన్నారు, రాజీవ్ కెనాల్ భూములు ఇచ్చిన రైతులకు చెక్కులు అందించడం జరుగుతుందని అన్నారు.. ఈ సందర్భంగా వైరా రిజర్వాయర్ కు ఆయకట్టు స్థిరకరణకు నీళ్లు ఇవ్వడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి కి, అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగావైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు పాయం వేంకటేశ్వర్లు , జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పివి కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి దశమ బ్రహ్మోత్సవాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,** మణుగూరు సింగరేణి ఏరియా శ్రీ వెంకటేశ్వర స్వామి దశమ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్వామి వారికి కళ్యాణోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్, సుమతి రాంచందర్ దంపతులు హాజరై స్వామివారి బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. వీరితో పాటు టి.లక్ష్మీపతి గౌడ్ దంపతులు మరియు ఆర్ శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన స్వామివారి కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తజనం పోటెత్తారు ఆలయ ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమోగింది. గ్రామ కళ్యాణార్థం, లోకకల్యాణార్థం భక్తుల యదోచిత సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మేళతాళాలతో, సన్నాయి ధ్వనులు, నృత్యాలు వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో పులకరించి పోయారు. అనంతరం ఆలయ కమిటీ వారు అందించిన తీర్థప్రసాద వితరణ భక్తులు స్వీకరించారు. స్వామి వారి బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలో డాక్టర్ శేషగిరి రావు దంపతులు పాటు మరి కొంతమంది దంపతులు హాజరై కళ్యాణోత్సవ కార్యక్రమమును అత్యంత శోభాయమానంగా కమనీయంగా రమణీయంగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# డిజె సౌండ్స్ పై పోలీసుల అంక్షలు.

-వివాహ,ఇతర వేడుకలలో డీజే సౌండ్స్ పెట్టే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు.

-వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగేందర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 3.** మీడియాతోమాట్లాడుతూ. ఇంటర్మీడియట్, పదవతరగతి , ఇతర పోటి పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో, ఇతర వేడుకలలో డీజేసౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డీజే సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, డీజే ల యజమానులపై మరియు వేడుకల కోసం డీజే సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి, డీజే లని సీజ్ చేసి, వారిని జైలు కి పంపబడున్నాని . కావున డీజే సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు డీజే సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని పోలీస్ వారి హెచ్చరిస్తున్నారు.

# పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి..

- పురోగతిపై సంతృప్తి..
- మరింత కృషి దిశగా పయనించాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అదేశాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,**
ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్ , నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి డ్కెరెక్టర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు. ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసిడిపార్టుమెంట్‌కు మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ విబికమలాసన్ రెడ్డి అన్నారు.
సోమవారం ఖమ్మం,కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణలో ఎక్సైజ్‌శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జి ల్లాలో పట్టుకోవడం అనందంగా ఉంద%-%న్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుంద%-%ని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జ్‌షీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు.
ఈ కార్యక్రమంలో డ్కెరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏ సి గణేష్,సీఐ రహిమ్‌ఉన్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్ లను డ్కెరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు.

- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ.
- భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు.
- మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి.
- మధ్యాహ్న భోజన పథకం బిల్లుల ఆన్లైన్ చెల్లింపులకు యాప్ రూపొందించాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,** ఆన లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ, ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందుకు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు . పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా వివిధ రకాల రిపోర్టులు ఉంటాయని, అవి ప్రస్తుత యాప్ లో ఒకేసారి జనరేట్ అయ్యే విధంగా లేవని, నెలవారి సంగ్రహక రిపోర్టు ఆధారంగా బిల్లులు వాటికవే జనరేట్ అయ్యే విధంగా ప్రత్యేక ప్యాకేజీ మధ్యాహ్న భోజన పథకం యాప్ ను మెరుగుపరచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం యాప్ ద్వారా రోజు వారి కచ్చితంగా హాజరు పాఠశాల స్థాయిలో ఆన్లైన్ లో ఇవ్వవలసి ఉన్నందున దానికి ఆయా పాఠశాలల ఏఎంలు యాప్ లో విద్యార్థులకు ఖచ్చితమైన హాజరు వివరాలను నమోదు చేయాల ని దానిని నెలవారి రిపోర్ట్ ను ఎంఈఓ ఆన్లైన్ లో ధ్రువీకరించడం ద్వారా మధ్యాహ్నం భోజన పథకం బిల్లులు ఆన్లైన్లోనే జనరేట్ అయ్యేలా యాప్ ను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. దానికి గాను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సంతృప్తి వ్యక్తం పరిచి యాప్ రూపొందించే దిశలో కృషి చేయాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్, ఎఫ్ఓ శ్రీనివాసరావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బయ్యవరపు గోవిందరావుకు నివాళులర్పించిన సిపిఎం కాంగ్రెస్ పార్టీ నాయకులు ..



**తల్లాడ, మర్చి 3 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన బయ్యవరపు శ్రీనివాసరావు తండ్రి గోవిందరావు ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు కె.వి సిపిఎం డివిజన్ నాయకులు నల్లమోతుమోహన్ రావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవింద శ్రీనివాసరావు ట్రాక్టర్, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, పెరసాని వెంకటయ్య సుధా వెంకటేశ్వర్లు బయ్యారపు శ్రీను సుంకర కృష్ణయ్య రామారావు, అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## టైలర్ వృత్తిదారులకు ఆర్థిక చేయూతనివ్వాలి.

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 03,** కొత్తగూడెం కార్పొరేట్ సంస్థలు, మాల్స్ ఏర్పాటుతో నష్టపోయి ఉపాధి కోల్పోతున్న టైలర్ వృత్తి దారుల కు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామవరం పంజాబ్ గడ్డ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ అనాదిగా టైలర్ వృత్తిపై ఆదారిపడి జీవిస్తున్న కుటుంబాలు రెడీమేడ్ వస్త్రాల ప్రవేశంతో ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల, వసతి గృహాల విద్యార్థుల యూనిఫారంను టైలర్లకు అప్పగించి ప్రస్తుత ధరలకు అనుగుణంగా కోలి చెల్లించాలని, వీరు ఆర్థికంగా స్థిరపడేందుకు సిఎం స్వయం సహాయక నిధి నుంచి ఒక్కో కుటుంబాలని రూ.5 లక్షల వడ్డీలేని ఋణం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందించి భరోసా కల్పించాలని కోరారు. సమావేశంలో టైలర్లు ఎన్ నాగేశ్వరరావు, రమేషు, కొండ శ్రీనివాసు, సురేష్, సాయి, స్నేహ, రమా, సోనీ, కావ్య, కమల తదితరులు పాల్గొన్నారు.

## బయ్యవరపు గోవిందరావుకు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ..



**తల్లాడ మర్చి 3 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన బయ్యవరపు శ్రీనివాసరావు తండ్రి గోవిందరావు ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు కె.వి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవింద శ్రీనివాసరావు ట్రాక్టర్, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, కోసూరు రామారావు, అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కబ్జాల నాగరాజు..నీ అక్రమాల లెక్క తేలుస్తాం..

- ఆటో డ్రైవర్ వి నీకు ఇన్ని కోట్లు ఎలా వచ్చాయి..
- నీ కబ్జాలు, దందా వల్లనే బీఆర్ఎస్ పతనం అయింది
- అధికార మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా..?
- బీఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై కాంగ్రెస్ నేతలు ముస్తాఫా, మిక్కిలినేని నరేంద్ర ఫైర్



**సి కె న్యూస్ ప్రతినిధి:**కబ్జాల నాగరాజు నీ అక్రమాల లెక్క తేలుస్తాం... నీ భూకబ్జాల గుట్టు విప్పుతాం... కేవలం ఆటో డ్రైవర్గా జీవనం ప్రారంభించిన నీవు వందల కోట్లలో ఎలా సంపాదించగలిగావు... చెమటోడ్చావా..? రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించావా? ఏం పని చేసి సాధించావు..? నీ కబ్జాలు నీ భూ దందాల వలనే కదా బి.ఆర్.ఎస్ పార్టీ పతనమైంది... ఆనాడు అధికారం ఉందన్న మదంతో మాపై తప్పుడు కేసులు పెట్టలేదా...? మాపై పిడి యాక్ట్ పెట్టి... రౌడీషీట్లు పెట్టించి... మమ్మల్ని జైల్లోకి పంపలేదా...? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మిక్కిలి నరేంద్ర బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు పై ద్వజమెత్తారు. సోమవారం సాయంత్రం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు టిఆర్ఎస్ నేత పగడాల నాగరాజు పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో కబ్జాలకు కేరఫ్ గా నాగరాజు జీవనాన్ని కొనసాగించారు అన్న విషయం నగర ప్రజలకు తెలుసు అని అన్నారు. గట్టయ్య సెంటర్లో 500 గజాల స్థలం ఆక్రమించి 57వ డివిజన్లో ఏడు కోట్ల విలువ చేసి అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి పంచాయతీ కోసం వచ్చిన ఓ పబ్లిక్ స్కూల్ కు చెందిన వ్యక్తి వద్ద నుండి 1000 గజాలు కాజేసిన చరిత్ర నీది. ఎన్ ఎస్ పీ శివాలయం నిర్మాణం పేరుతో రూ. 70 లక్షలు వసూలు చేసి అన్యాయంగా సంపాదించిన హీనమైన జీవితం నీదనే విషయం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి నుండి అన్యాయంగా రూ. 60 లక్షలు విలువ చేసే భూమిని కాజేసి నేటికీ వారిని న్యాయస్థానాల వరకు తిరిగేలా చేసావు. అధికారంలో ఉన్నప్పుడు రాజయోగాలు అనుభవించి అన్యాయంగా మాపై డివిజన్లో తిరిగినా తప్పుడు కేసులు పెట్టించి నిర్బంధాల గురి చేసి పైశాచిక ఆనందం పొందావని విమర్శించారు. తనపై 26 తప్పుడు కేసులు, తన సతీమణి పై 7 తప్పుడు కేసులు పెట్టించావని గుర్తు చేశారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతాం నీ అక్రమాల గుట్టు విప్పి ప్రజల ముందు ఉంచుతాం. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిన్ను కబ్జా కోరుగా గుర్తించి కేసులు నమోదు చేసి జైలుకు పంపింది. ఈ విషయం జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని విమర్శించారు.

సాక్షాత్తు ఆ శ్రీరామచంద్రుడు భూమిని కాజేసి కటకటాల పాలైన హీనమైన చరిత్ర నీది అని విమర్శించారు.

నేను కబ్జా కానీ, భూ దందా కానీ, ఒక్కరి వద్ద పంచాయతీ చేసి ఒక్క రూపాయి తీసుకున్నా అని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధం అని కాంగ్రెస్ నేత ముస్తఫా సవాల్ విసిరారు.

ఉద్యోగం కోసం డబ్బులు తీసుకున్న అంటున్నాడు, ఖాళీగా తిరుగుతుంటే తనకు ఉద్యోగం ఇప్పించే ప్రయత్నం చేశా, కుదరక తన డబ్బులు తనకు ఇచ్చేశా అని సమాధానం ఇచ్చారు.

రాంబాయి అనే మహిళ ఇంటి విషయం గతంలోనే ప్రెస్ క్లబ్ లో మేము ప్రెస్ మీట్ పెట్టాం, వాస్తవాన్ని వివరించామని తెలిపారు.

పగడాల నాగరాజు అపార్ట్మెంట్ విషయంలో సీరియస్ గా పని చేస్తుంటే దానిని తప్పుదోవ పట్టించేందుకు నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆరోపించారు. నేను కారులో తిరుగుతుంటే నువ్వు ఆటో తొలుతున్నావ్, నా ఇంటికి వచ్చి రెండు వేలు తీసుకుంది నువ్వు కాదా అని గుర్తు చేశారు.

సుపారి డబ్బులు తీసుకుని హత్యలు చేసింది నువ్వు, నన్ను రౌడీ షీటర్ అంటావా..? అని ప్రశ్నించారు. ప్రజలు నిన్ను ఎందుకు ఓడిపించారు, నన్ను ఎందుకు గెలిపించారో గుర్తుంచుకో అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ 57 డివిజన్ చెందిన నాగరాజు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల ఉద్యానవన అధికారి రైతులకు అందుబాటులో ఉండాలి

- ఆ పతి వెంకట రామారావు భాజపా నాయకుడు



**తల్లాడ మర్చి 3 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** సోమవారం తల్లాడ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తల్లాడ మండల ఉద్యానవన రైతులు తరపున స్థానిక రైతులతో కలసి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందించారు ఈవినతిలో మండలంలో ఉద్యానవన రైతులకు సూచనలు సలహాలు లేక పలు ఇబ్బందులు పడుతున్నారని మండలంలో ఆరువేల ఎకరాల పైగా మిర్చి తోటలు వేస్తుంటే కనీసం పర్యవేక్షణ కరువైనదని అట్లాగే మామిడి తోటలు ఈ మండలంలో సుమారుగా రెండువేల ఎకరాల తోటలు కలవు ప్రస్తుత సీజన్లో మామిడి పూత ఆగక రైతులు నానా అవస్థలు పడి రకరకాల మందులు పిచికారీ చేస్తూ ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారు కనీసం వారిని పట్టించుకునే అధికారి లేకపోవడం, మండలంలో కూరగాయల సాగు కూడా ప్రోత్సహించడం లేదు ప్రభుత్వం పామాయిల్ తోటలు పెంపు కోసం ఎన్నో రకాల రాయితీలు ఇస్తుంటే కనీస ప్రజలను చైతన్య పరచి తోటలు వేసే దిశలో ఉద్యానవన శాఖ అధికారి అసలు లేరు. తల్లాడ మండల ఉద్యానవన శాఖ అధికారి అయిన నగేష్ అలసత్వంతో ఈ మండలంలో ఉద్యానవన రైతులు కుదేలైపోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు పోతున్నారు మండలంలో రైతులను ప్రోత్సహించే నాధుడు కరువయ్యారు ఆ శాఖ ద్వారా రైతులకు పలు సబ్సిడీలు రాయితీలు పరికరాలు ఉన్నాయి కానీ మండలంలో ఏ ఒక్క రైతుకి అందిన పాపాన పోలేదు పూర్తిగా మసిపూసి మారేడు కాయ చేస్తున్నారు నగేష్ కనీసం చరవానికి కూడా అందుబాటులో ఉండరు మేము ఈ వినతిని తాసిల్దారు కి ఇచ్చిన సందర్భంలో వారు అధికారి నగేష్ కి చరవాణిలో సంప్రదించగా కనీస సమాధానం రాలేదు వారి ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేదు నగేష్ .ఇలా ఉన్నది వారికి రైతుల పట్ల ప్రేమ ఉద్యానవన శాఖ నుంచి ఎన్నో రాయితీలు ఎన్నో వ్యవసాయ పరికరాలు అందించాల్సింది పోయి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారు దాని వలన మండలంలో రైతాంగం తీవ్రస్థాయిలో నష్టానికి గురవుతున్నది. కావున ఉద్యానవన శాఖ అధికారి నగేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు తక్షణమే నూతన హార్టికల్చర్ ఆఫీసర్ నియమించి రైతులకు సహాయపడే విధంగా ఉండేటట్లు చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో అధికారిని నిరంతరం రైతులకు అందుబాటులో ఉండేంతవరకు రైతుల తరపున భాజపా పోరాటం చేస్తుందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు తేజావత్ బాలాజీ నాయక్ వాడవల్లి నాగేశ్వరరావు తమ్మిశెట్టి కృష్ణ పెరిక కిరణ్ చల్ల నరేష్ ఎల్లంకి సుధాకర్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

## దిశా ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,**దిశ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం రేగా కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ బీవీ రాజు ఆదేశాల అనుసారం వైస్ చైర్మన్ కళ్యాణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలను అందించారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్వైజర్ మద్దెల అన్నపూర్ణ, అశ్వాపురం మండల సభ్యులు తోటమళ్ళ నిర్మల, మాలోత్ సువర్ణ, మల్లు స్వరూప మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# హైకోర్టు అడిషనల్ గవర్నమెంట ప్లీడర్ గా జెట్టి సల్మాన్ రాజ్..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 03,**భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది జెట్టి సల్మాన్ రాజ్ ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ( ఏ జి పి )గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు జారి చేసినట్లు ప్రెస్ నోట్ విడుదల చేసిన సల్మాన్ రాజ్..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ..నా యొక్క నియమానికీ సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి , తుమ్మల నాగేశ్వరావు కి, మరియు మహబాద్ ఎం పి పోరిక బలరాం నాయక్ కి,భద్రాచలం ఎమ్ ఎల్ ఏ తెల్లం వెంకట్రావుకి కృతజ్ఞతలు తెలియజేసారు.. అధేవిధంగా తనకి ఇటువంటి గుర్తింపు రావడానికి మొదటినుంచి తన వెన్నంటే ఉంటు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అంధించిన తన మిత్రుడు మరియు టి పి సి సి రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..

**జెట్టి సల్మాన్ కి బుడగం శ్రీనివాస్ అభినందనలు:**

ఆదినుంచి అంధరితో స్నేహపూర్వకంగా మెలుగు తు , సామాన్యుడికి కూడా న్యాయం అందేలా కృషి చేస్తు ధనార్జనకు విలువ ఇవ్వక, ప్రతి పేదవాడికి సమానమైన చట్టపరమైన సహాయ సహకారులు అంధిస్తు సౌమ్యుడిగా మన్ననలను పొంది భద్రాచలం కోర్టు లో విధులు నిర్వహిస్తు ఉన్నత స్థానానికి చేరుకున్న తన మిత్రుడు జెట్టి సల్మాన్ ఈరోజు తెలంగాణ హైకోర్టు లో ప్రభుత్వ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏ జి పి )గా నియమితులవ్వడం అభినందిచదగ్గ పరిణామంగా హర్షం వ్యక్తమ్ చేస్తు ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బుడగం శ్రీనివాస్.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

**LAW OFFICERS** – High Court for the State of Telangana – Appointment of Sri Jetti Salmon Raju, Advocate as Assistant Government Pleader in the High Court for the State of Telangana - Orders – Issued.

LAW (LEGAL AFFAIRS, LEGISLATIVE AFFAIRS & JUSTICE-G) DEPARTMENT

G.O.Rt.No.190 Dated:28.02.2025.

Read the following:-

1. G.O.Ms.No.187, Law, dated: 06.12.2000.
2. G.O.Rt.No.226, Law, dated: 07.04.2007.
3. G.O.Rt.No.427, Law, Dated:02.08.2024.
4. Letter No.52/2024-5, dated:03.02.2025 from the Advocate General for the State of Telangana.

***

ORDER:-

Under instruction 4 of the Telangana Law Officers (Appointment and Conditions of Service) Instructions, 2000 issued in the G.O. first read above, Government of Telangana, in consultation with the learned Advocate General for the State of Telangana, hereby appoint Sri Jetti Salmon Raju, Advocate as Assistant Government Pleader in the High Court for the State of Telangana, for a term of three years with effect from the date of assumption of charge of the post or until termination of services or further orders of the Government, whichever is earlier.

2. The terms and conditions of his appointment shall be as follows:-

(1) (a) He shall function under the general superintendence and control of the learned Advocate-General and shall perform such duties and functions as assigned to them by the learned Advocate-General from time to time.

(b) He shall not appear or give any advice against the interest of the Government or any State Public Sector undertaking or Company.

(c) He shall be wholly responsible for ensuring that all cases entrusted to them are properly prepared and represented in Courts.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

R.THIRUPATHI,
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs and Justice.

To
Sri Jetti Salmon Raju, Advocate, through the Advocate General for the State of Telangana, Hyderabad.
The Advocate General for the State of Telangana, Hyderabad.
The Additional Advocates General, State of Telangana, Hyderabad.
The Registrar General, High Court for the State of Telangana.
The State Public Prosecutor, High Court for the State of Telangana.
The Administrator, Government Pleaders' Office, Telangana, High Court Buildings, Hyderabad.
The Administrative Officer, O/o. the Advocate-General, High Court Buildings, Hyderabad.
The Accountant General, Telangana, Hyderabad.
The Pay and Accounts Officer, Hyderabad.
The Accounts Officer, Government Pleaders' Office, High Court Buildings, Telangana, Hyderabad.
Copy to: The Prl. Secretary to Hon'ble Chief Minister.
,, : The P.S. to Chief Secretary, Government of Telangana.
,, : The P.S. to Special Chief Secretary, Finance.
,, : The P.S. to Secretary, Law Department.
,, : S/f and S/c.

// Forwarded :: By Order //
SECTION OFFICER

OFFICE OF THE ADVOCATE GENERAL

No.244/2025 Date: 17-03-2025

Copy communicated

// Assistant Administrator //

Govt. of Telangana, High Court, Hyderabad-66.

# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , మార్చి- 03:**
యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.
రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్స్ నిషేధించామని, స్టీల్ బాటిల్స్ మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఏర్పాటు చేసిన టీ స్టాల్స్ లో కూడా ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. జిల్లాలో మండలాల్లోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్లాస్టిక్ ఫ్రీ చేశామని అన్నారు.
అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, ఎం. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం 03-03-2025న మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను శ్రీ ముజామిల్ ఖాన్ ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ , అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ, కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషశ్రీ కార్యదర్శి పి సుధారాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ కే శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు హాజరయ్యారు.
మార్చి 8 వ తారీకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వివిధ క్రీడల పోటీ కార్యక్రమాలు ఉంటాయని జిల్లాలోని గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు
మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వాహకులు, కార్యవర్గ సభ్యులు వై మంజుల సంయుక్త కార్యదర్శి, కె విజయలక్ష్మి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి శారద పబ్లిసిటీ సెక్రటరీ, ఆశాలత డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, కళావతి బాయ్ డిఎం అండ్ హెచ్ ఓ, రాజేశ్వరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పద్మశ్రీ డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్, జి జ్యోతి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎన్ మాధవి ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, డి పుష్పలత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ, ఎన్ విజయలక్ష్మి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, ఎన్ కనకదుర్గ, బి నాగేంద్ర కుమారి, ప్రమీల, డి సుజాత, లావణ్య, వాణిశ్రీ, వాసవిరాణి, ఉదయశ్రీ, చంద్రకళ, నాగమణి, జోష్ణ, వీరభద్రమ్మ, విజయ్ కుమారి, సరళ దేవి, నాగమణి, ప్రమీల, రమాదేవి, అనిత, సుమ మాధురి, కృష్ణకుమారి మరియు మహిళా గెజిటెడ్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సింగరేణి - ఆర్ వీ యూ ఎన్ ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు.

- 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు.
- రాజస్థాన్ విద్యుత్ సంస్థ తో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం.
- రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు.
- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.
- సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు : రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ
- వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26% రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ కు వాటా.
- ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టు తో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 03,**136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు.
ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు.
తెలంగాణ - రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహద పడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారుల కు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు.
కార్యక్రమం లో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటి వరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల లో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి. సత్య నారాయణ రావు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2%ఇ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపం లో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకు పోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి ....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణి అర్జీల కంప్యూటర్ నమోదీకరణను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -03:**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
ముందుగా కలెక్టరేట్ లోని ప్రజావాణి దరఖాస్తుల నమోదు కంప్యూటర్ సెక్షన్ కు వెళ్లి అర్జీల నమోదును పరిశీలించారు. దరఖాస్తులను స్పష్టంగా కనపడే విధంగా స్కానింగ్ చేయాలని సూచించారు. అనంతరం చేయూత పెన్షన్ సహాయక కేంద్రం తనిఖీ చేసి తగు సూచనలు చేశారు.
ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ శాఖకు వచ్చిన అర్జీలను మరొకమారు పరిశీలన చేసి, పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.
సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ నివాసి తాటి రాములు సర్వే నెంబర్ 113 లో గిరిజనుడైన తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఖమ్మం కార్పొరేషన్ ప్రకాశ్ నగర్ కు చెందిన సి.హెచ్. విజయ్ కుమార్ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు నుండి లోన్ మంజూరు చేయించి దివ్యాంగుల కోటాలో మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండి ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ మెప్మా అధికారికి రాస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఖమ్మం నగరానికి చెందిన బత్తుల వినయ్ కుమార్ తాను వంద శాతం దివ్యాంగుడినని, దివ్యాంగుల కోటలో తనకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
కల్లూరు మండలం నివాసిని ఎన్. సుజాత ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి వరకు చదువుకున్నానని, కల్లూరు లోని నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో స్వీపర్ పోస్ట్ ఖాళీగా ఉందని దివ్యాంగుల కోటాలో తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీఈ ఎన్.ఎస్.పి. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలి

**తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ ఉద్యమము.**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డ్ మీద కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకి ఇచ్చిన హామీలైన ప్రతి ఉద్యమకరుడికి 250 చ: గ: స్థలాన్ని , 25వేల పెన్షన్ సౌకర్యం , గృహ నిర్మాణం కొరకు 10లక్షల రూపాయల నగదు లను వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసి పోస్ట్ బాక్స్ లో వెయ్యడం జరిగింది . 33జిల్లాలో ఉన్న తెలంగాణ ఉద్యమ కారులు అందరూ తమ తమ జిల్లాల్లో ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమము ద్వారా పోస్ట్ కార్డ్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ చేస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారి మానిఫెస్టో లో గత ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకరులకి పైన తెల్పిన హామీలను 6 గ్యారంటీల స్కీమ్ లో పొందుపరచడం జరిగింది . కాబట్టి ఆ హామీలను అమలు చెయ్యాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ఉద్యమము ప్రారంభం చేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా "కె.వి.కృష్ణారావు , తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మరియు ఉద్యమకారులు గుంతేటి వీరభద్రమ్ , పెళ్లూరి విజయ్ కుమార్ , రవిచంద్ర చౌహాన్ , షేక్ నాగుల్ మీరా , షేక్ అబ్బాస్ అలి , బురాన్ , ఆసిఫ్ , శ్రీనివాస్ నాయక్ , బాలిని భాస్కరరెడ్డి , దేవిరెడ్డి విజయ్ , భట్టు రాజేందర్ నాయక్ , బెల్లంకొండ నాగేశ్వరావు , రాము గౌడ్ , వల్లేపు సోమరాజు , యాకూబ్ , గాలి రాము గౌడ్ , అంకాలు , శ్రీనివాస్ విజయ్ , గద్దే వెంకట్రామయ్య , రెడ్డేబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , జయ తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి 64వ పుట్టినరోజు వేడుకలు.

**సి.కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 3.**ఈరోజు తుమ్మల నరసయ్య సేవా సమితిగౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి 64వ పుట్టినరోజు నిర్వహించిన మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్దన్ రెడ్డి వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి అరూరు తుమ్మల నరసయ్య సేవాసమితి అధ్యక్షులు మరియుయాదవ సంఘం అధ్యక్షుడు కసిర బోయినలింగయ్య సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణ ఆవుల అంజయ్య మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య కాంగ్రెస్ యూత్ నాయకులు కోయగూరి మధు ఎలిమినేటిసంతోష్ మీసాల మచ్చ గిరి మహేష్ఈజన్మదిన వేడుకలు తుమ్మల నరసయ్య సేవా సమితి కార్యదర్శిపిట్టల సుధాకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



# ప్రతిఘటన పోరాట యోధుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభని జయప్రదం చేయండి.




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం: మార్చి 11న ఖమ్మంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, ప్రతిఘటనోద్యమ సారథి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతిని నిర్వహిస్తున్నామని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, గౌని ఐలయ్య లు తెలిపారు.

ఈరోజు %జూ× (వీ-ా%) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి %వీ%. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ 60వ దశకం చివరి కాలంలో ప్రపంచంలోను, భారతదేశంలోనూ విప్లవాల ప్రభంజనం వేసిన కాలంలో దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యామ్నాయ పోరాట పంథను నిర్మాణాన్ని ఎజెండాగా మన ముందుంచిందని, ఈ పోరాట ప్రభావంతో విప్లవాల వెలువ పెల్లుబికిందని, ఈ ప్రభావాలతో కొనసాగిందే గోదావరిలోయ గిరిజన రైతాంగ ప్రతిఘటనోద్యమమని ఈ పోరాటాలు దేశంలోని యువతను మేల్కొల్పాయని, ఆ పోరాట స్ఫూర్తితో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) సాధారణ విద్యార్థినుండి విప్లవోద్యమ నిర్మాణానికి మారుపేరుగా రూపొందాడని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వారసత్వం కలిగిన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో కామ్రేడ్ రవన్న జన్మించారని అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు భూములు పంచిపెట్టారని నిర్బంధ కాలంలో అడవి బాటపట్టి , అజ్ఞాత దళ కమాండర్ గా 48 సంవత్సరాలు రహస్య జీవితం గడిపిన పోరాటయోధుడని అన్నారు. రహస్య జీవితం గడుపుతూనే ఆదివాసి గిరిజన ప్రజానీకం కోసం ఫారెస్ట్ వారికి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల పోడు భూములను సాధించి పెట్టారన్నారు. విప్లవ పార్టీల ఐక్యత కోసం నిరంతరం కామ్రేడ్ రవన్న కృషి చేశారని, విప్లవోద్యమం చీలికల వలన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని పాలకవర్గాలకు లాభం చేకూరుస్తుందని రవన్న బలంగా విశ్వసించేవాడన్నారు . దోపిడీ పీడనా అణిచివేత లేని సమ సమాజం కోసం తుది శ్వాస వరకు పోరాడిన రవన్న భారత విప్లవోద్యమ ఎవనికి పై జరగని ముద్ర వేశాడన్నారు.

నే డు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ , షా ల ప్రభుత్వం ఆదివాసీ,మైనారిటీల మీద దాడులు దౌర్జన్యాలను కొనసాగిస్తుందని, వీటిని వెంటనే నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాన్ని కొనసాగిస్తూ కేసులు పెడుతూ జైలుపాలు చేస్తూ , ఆపరేషన్ కగారు పేరుతో అమాయకపు ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్లతో హతమారుస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే ప్రజల ఎంత ఐక్యం కావాలని అందుకు కామ్రేడ్ రెవెన్యూ చూపిన బాటలో పయనించాలని వారు పిలుపునిచ్చారు. న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చ్ 11న ఉదయం 11 గంటలకు జడ్పీ సెంటర్ నుంచి భక్త రామదాసు కళా క్షేత్రం వరకు ప్రదర్శన అనంతరం సభను నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో %జూ× (వీ-ా%) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బందారి ఐలయ్య, అరుణోదయ నాగన్న, డేవిడ్ కుమార్ , ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, జిల్లా నాయకులు వై.ప్రకాష్, ఎస్.కే.సుభాన్ , శీలం సుదర్శన్ , పి.విప్లవ్ కుమార్ , ఐ.వెంకన్న , వివి.రావు, కే.సురేష్ , పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని మోసగించిన కాంగ్రెస్ నేత ముస్తఫాపై చర్యలు తీసుకోవాలి

**బి ఆర్ యస్ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు డిమాండ్..**

సి కె న్యూస్ ప్రతినిధి. ఖమ్మం టౌన్..

గత పది ఏళ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ విభాగాలలో ప్రభుత్వ ఉద్యోగాలులలో అవకాశం కల్పిస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకొని నేటి వరకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించకుండా యువతను రోడ్డుపాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముస్తఫాపై ప్రభుత్వం చర్యలు తీసుకొని బాధిత యువకులకు వారు చెల్లించిన డబ్బులను తిరిగి అప్పగించాలని భారత రాష్ట్ర సమితి ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు డిమాండ్ చేశారు..

సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బాధితుల తో కలిసి సమావేశంలో పగడాల నాగరాజు మాట్లాడారు..

బాధితులకు న్యాయం జరిగే వరకు టిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన బాయితులను మోసగించిన వారిని హెచ్చరించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ...




పెద్దమోని నరేష్ తండ్రి: అబ్బయ్య. వయస్సు 26 సం?లు వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం: 3-6, యాచారం గ్రామం %ఁ% మండలం, రంగారెడ్డి జిల్లాకు చెందిన నివాసి, ఖమ్మంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ ముస్తఫా 2015 సం?లో మహ్మద్ తాజుద్దీన్ ద్వారా పరిచయమయ్యాడని, ఖమ్మం అను అతను పరిచయంచేసి ఇద్దరు కలిసి నాకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి. తరువాత మొత్తం నాలుగు స్టేట్ గవర్నమెంటు ఉద్యోగాలు మరియు ఒకటి సెంట్రల్ రైల్వే గవర్నమెంట్ ఉద్యోగం ఉన్నాయని. చెప్పి తనతో పాటు నలుగురిని చూడమని చెప్పగా.. తన కుటుంబమునకు సంబంధించిన మేనత్త 1) దూష కృష్ణవేణి భర్త: శ్రీనివాసు నివాసం: షేర్ గూడ, ఇబ్రహింపట్నం మండలం, రంగారెడ్డి, నా స్నేహితులు 2) గుండ్లపల్లి మధుసూధన్ తండ్రి: వీరారెడ్డి, నివాసం: చింతలపల్లి, ఆమన్గల్ మండలం, 3) గంగగోని సతీష్ గౌడ్ తండ్రి: ప్రభుగౌడ్ నివాసం: వేములవాడ టౌన్, 4) కొండపు లోకేష్ తండ్రి: లక్ష్మణ్ నివాసం: గూల్నాక, అంబర్పేట, హైదరాబాదు. నేను 5) పెద్దమోని నరేష్ తండ్రి: అబ్బయ్య, ఐదుగురము కలసి రెండు దఫాలుగా అనగా ది. 23-09-2015లో రూ13,00,000/- నెలరోజులో అందజేశామని తెలిపారు.

ఆ తరువాత అదిగో అదిగో అంటు. నాతో రెండు, మూడు సార్లు ఖమ్మంకు వచ్చి అడిగామనీ, అయినా కాలయాపనతో రేవు, మాపు అని నాన్చివేత ధోరణి అవలంభిస్తున్న ముస్తఫా మాటలపై అనుమానం వచ్చి, ఇక లాభం లేదని గ్రహించి మాకు ఉద్యోగాలు ఇప్పించకున్నా మేము ఇచ్చిన మా డబ్బులు. మా ఒరిజినల్ సర్టిఫికెట్లు మాకు ఇచ్చేయమని ఒత్తిడి చేశామన్నారు..దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచిపోవడంతో, విసుగు చెందిన మేము తేది 18-05-2018 వారు ఖమ్మం పోలీస్ కమీషనర్ గారికి ఫిర్యాదు చేశామని, మా గోడు విన్న కమీషనర్ ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులకు అప్పజెప్పినారనీ, వారు ముస్తాఫాను పిలిచి అడగగా అతను 6 నెలలు సమయంలోపు ఇస్తాను అని పోలీస్ వారి ముందే డబ్బులకు బదులుగా సూర్యపేటలో ఉన్న 200 గజాల ప్లాట్ ఇస్తాను అని అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చి పది లక్షలకు గాను 3 చెక్కులు ఇచ్చినాడనీ, ఒక వారం రోజుల తర్వాత టాస్క్ ఫోర్స్ పోలీస్ వారుఒరిజినల్ సర్టిఫికెట్లు మాకు అందజేశారని. ముస్తఫా వ్రాసి ఇచ్చిన 6 నెలల గడువు ముగిసినా గాని మాకు ఒక్క రూపాయి వాపసు ఇవ్వలేదనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.. ప్లాటును కూడా మాకు స్వాధీన పరచలేదని, ఈ విధంగా మరో రెండు సంవత్సరాలు గడిపినాడని వారు ఆరోపించారు. ఆతరువాత కరోనా ప్రభావంతో మరో రెండు సంవత్సరాలు గడిచిపోయినాయని, కరోనా పరిస్థితులు కాస్త కుదుట పడ్డాక తాము మళ్ళీ ఖమ్మం లోని ముస్తాఫా ఇంటికి వెళ్ళగా ముస్తాఫా జైలు కు పోయినాడు ఎప్పుడు వస్తాడో తెలియదని అతని భార్య చెప్పిగా, చేసేదేమి లేక తిరిగి వెళ్ళిపోయామని,ఒక సంవత్సరం తర్వాత ముస్తఫా జైలు నుండి విడుదల అయినాడని తెలియడంతో తాము డబ్బులు అడగగా.. కార్పోరేషన్ ఎన్నికలు ఉన్నాయని, ఆతర్వాత ఇస్తానని చెప్పగా, . ఈ విధంగా మమ్ములను మభ్యపెడుతు వస్తున్నాడు వారు ఆరోపించారు. నేటి వరకు తమ డబ్బులు తమకు ఇవ్వలేదని అన్నారు.తగు చర్యలు తీసుకొని, ప్రభుత్వ ఉద్యోగం పేరుతో నిరుపేదలను మోసం చేసిన ఖమ్మం కాంగ్రెస్ నాయకుడి నుండి తమకు డబ్బులు ఇప్పించి, న్యాయం చేయగలరని వేడుకుంటున్నాని బి ఆర్ యస్ పార్టీ కార్యాలయ వేదిక పై నుంచి సంబ%శీ%ధిత అధికారులను వేడుకుంటున్నట్లు చెప్పారు.

విలేకరుల సమావేశంలో బాధితులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రవాణా రంగం రక్షణ కొరకై మార్చి 24న చలో పార్లమెంట్

ఒంగోలు మార్చి 3 సి కే న్యూస్ రవాణా రంగాన్ని రక్షించుకుందాం ,కార్మిక చట్టాలను కాపాడుకుందాం .చలో పార్లమెంట్ మార్చి 24 జయప్రదం చేయాలని. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఒంగోలు సిఐటియు ఆఫీస్ నందు మీడియా సమావేశం జరిగింది. ఈ మీడియా సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, నాయకులు తంబి శ్రీనివాసులు, మున్నాభాష పాల్గొన్నారు.ఛలో పార్లమెంట్ ఎందుకు రవాణా రంగం ఈ రిక్షా మొదలుకొని ఆటో లారీ టాక్సీ ప్రైవేటు బస్సు ఆర్టీసీ స్కూల్ బస్ అంబులెన్స్ ట్రక్స్ మినీ వెహికల్స్ తీవ్ర సంక్షోములకి నెట్టబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఈ దృష్టికి కారణం. కార్మికుల పని పరిస్థితులు దుర్భరంగా మారాయి. ఈ పరిస్థితులు మారాలంటే ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి. అందుకే చలో పార్లమెంటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. కార్మికుల స్థితిగతులు పగలనకా రాత్రి అనక ఎండా వాన చలికాలంలో కూడా 24 గంటలు రోడ్లపై వాహనం నడిపేది డ్రైవర్లు మాత్రమే. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రమాదకర పరిస్థితిలో డ్రైవర్లు విధులు నిర్వహించాల్సి వస్తుంది .వీరందరికీ కనీస వేతనాలు చట్టబద్ధ సౌకర్యాలు సామాజిక సంక్షేమం చట్టం గానీ ఎలాంటివి లేవు అలాగే రోడ్లమీద సంఘవిద్రోహ శక్తుల యొక్క దాడులు ఇటీవల విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితి సామాజిక సంక్షేమ చట్టం లేని పరిస్థితిలో రవాణా కార్మికులు పనిచేస్తా ఉన్నారు. దానికి తోడు పుండు మీద కారం చల్లినట్టుగా మోటార్ వాహన చట్ట సవరణలో భాగంగా పెనాల్టీల భారం పెరుగుతున్నది పోలీసులు వేధింపులు నిత్యకృతం అయినాయి అయినా రాత్రనక ,పగలనక పనిచేసిన కుటుంబ పోషణ ప్రమాదకరంగా మారింది. దానికి తోడు ప్రమాదకరమైన లేబర్ కోడ్లు కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. కార్మికులకు కొద్దిపాటి వెసులుబాటు కల్పించే కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లులు తీసుకువచ్చింది. సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు బేరసారాల హక్కు సమ్మె హక్కు హరించబడ్డాయి ఈ కోడ్లు అమలకు ప్రభుత్వం తీవ్ర క్రుషి చేస్తుంది ఈ ఫలితంగా రమణారంగం కుదిలైంది అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గిన మనదేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది. ఇన్సూరెన్స్ ప్రీమియం టోల్ ఛార్జీలు విడిభాగాలు తదితర ఖర్చులన్నీ తడిసి మోపిడైనాయి. ఆదాయాలు అదనంగా పెరగలేదు ఫలితంగా వాహనాలు నిర్వహణ కుటుంబ పోషణ భారంగా తయారైంది అసలకే మోసం కేంద్ర ప్రభుత్వం 2019లో మోటారు వాహనాల చట్టానికి సవరణ ఉనికికే ప్రమాదం.. ఆటో టాక్స్ లారీ లాంటి వాహనాలు కొనుక్కొని బతుకుతున్న వారికి భారమైంది.ఓబర్ వాలా పోర్టల్ లాంటి కార్పొరేట్ శక్తులుకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహన చట్టంలో అగ్రిగేటర్ అనే కొత్త సెక్షన్ 93 చేర్చింది. మొత్తం రవాణాలను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది. ప్రభుత్వం మీద వ్యతిరే కత తీసుకురావాలి అందుకే చలో పార్లమెంట్ కి ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ పిలుపునిచ్చింది రవాణా కార్మికులు మార్చి3 నుండి 20 వరకు మండలాల్లో ప్రతి స్టాండ్ లో గేటు మీటింగ్ లు ,కరపత్రం ప్రచారం ,సమస్యలపై అర్జీలు ఇవ్వటం చేయాలని ప్రకాశం జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది.

# 9న సివిఎన్ రీడింగ్ రూం.. క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు



ఒంగోలు మార్చి 3 సి కే న్యూస్ )సివిఎన్ రీడింగ్ రూం, క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మార్చి 9న ఆదివారం స్థానిక సీవీఎన్ రీడింగ్ రూం. క్లబ్ పాలకమండలి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి చిల్లర వెంకట సుబ్బారావు తెలిపారు. ఆదివారం ఉదయం సివిఎన్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిరచారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందన్నారు. అదేరోజు మధ్యాహ్నం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఎన్నికలలో రెండు ప్యానెల్స్ తరఫున పోటీదారులు ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రకేసరి ప్యానెల్, మహాత్మాగాంధీ ప్యానెల్ తరఫున పోటీదారులు ఉన్నారని వీరు కాకుండా స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారన్నారు. మొత్తం 29 మంది పోటీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శి, ఈసీ మెంబర్లను ఓటర్లు ఎన్నుకోవటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జీవితకాల సభ్యులతో కలిపి మొత్తం 970 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా క్లబ్ నుంచి జారీ చేసిన గుర్తింపు కార్డుతో పాటు ఆధార్ కార్డ్ తీసుకురావాలని అన్నారు. ఎన్నికల కోసం రెండు పోలింగ్ బూత్లు ఏర్పాటు చేశామన్నారు. షటిల్ కోర్టులో, క్యారమ్స్ కోర్టులో పోలింగ్ బూత్లు ఏర్పాటుచేశామని సుబ్బారావు తెలిపారు. ప్రతి ఓటరుకు బ్యాలెట్ పేపర్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఓటర్ ఈసీ మెంబర్లలో కేవలం 6 గురికి మాత్రమే ఓటు వేయాలని అంతకన్నా ఎక్కువమందికి ఓటు వేస్తే ఆ ఓటు చెల్లదని ఆయన పేర్కొన్నారు. సివిఎన్ క్లబ్ బయట ఏర్పాటచేసే టెంట్లలో మాత్రమే ఓటర్లు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఉండాలన్నారు. కేవలం ఓటర్లను ఎన్నికల సమయంలో క్లబ్ లోపలికి అనుమతిస్తామన్నారు. విలేఖరుల సమావేశంలో ప్రిసైడింగ్ అధికారులు కనమాల రాఘవులు, వారణాసి శ్రీనివాస శాస్త్రి, అంగలకుర్తి ప్రసాద్, చిల్లర నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో బెట్టింగ్ ముఠా!

ఒంగోలు మార్చి 3 సి కే న్యూస్ ప్రకాశం జిల్లా సింగరాయకొండ, జరుగుమల్లి మండలాల పరిధిలో క్రికెట్ బెట్టింగ్కు పాల్పడుతున్న సుమారు 15 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సింగరాయకొండకు చెందిన వైకాపా నాయకురాలి భర్త ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు... గత పది రోజులుగా ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతుండడంతో కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో... తన అనుచరులనే బుకీలుగా ఏర్పాటు చేసుకుని బెట్టింగ్లు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఆయా గ్రామ శివార్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా ఆయన ఈ వ్యవహారం నడుపుతూ రూ.కోట్లకు పడగలెత్తాడని... యువకులను బెట్టింగ్లకు బానిసలుగా మార్చి నిలువునా దోచుకుంటున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. ఆభరణాలు, ఆస్తులు, పొలాలు సమర్పించుకున్న వారూ ఉన్నారు. అతడి వేధింపులు భరించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారని... మరికొందరు ఊరు విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై పోలీసులు లోతైన విచారణ జరిపితే కీలక విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది..

# అగ్రి వద్దయ్యా.. అక్షయ ముద్దయ్యా

**ప్రకాశం జిల్లాలో రూటు మార్చిన కలప దొంగలు**



ఒంగోలు మార్చి 3 సి కే న్యూస్ ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు అగ్రిగోల్డ్ భూముల్లోని జామాయిల్ తోటలను ఇష్టానుసారంగా నరికి రాయలసీమ ప్రాంతానికి తరలించిన కలప దొంగలు.తాజాగా రూటు మార్చారు. వారి గుట్టంతా బయటకు పొక్కడం, అమరావతి వరకు వెళ్లి అక్కడ కదలిక రావడంతో ఇక లాభం లేదనుకుని అగ్రిగోల్డ్ భూముల జోలికి పోకుండా అక్షయగోల్డ్ భూముల్లోని తోటలపై పడ్డారు.అక్షయగోల్డ్, అగ్రిగోల్డ్ భూముల్లోని జామాయిల్ తోటలను అక్రమార్కులు నరికి వేస్తూ తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖలకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ప్రజలే నేరుగా డయల్ 100కు ఫోన్ చేసి విషయం. చెప్పడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. వెలిగండ్ల శివారులో అక్రమంగా జామాయిల్ కర్ర లోడుతో ఉన్న లారీని స్వాధీనం చేసుకున్నారు. అగ్రిగోల్డ్, అక్షయ గోల్డ్ భూములన్నీ ఏపీ సీఐడీ ఆధీనంలో ఉన్నాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం వీటన్నింటినీ స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా ఇవేమీ పట్టించుకోవడం లేదు.రూ.కోట్ల విలువైన జామాయిల్ కర్రను ఎలాంటి పెట్టుబడి లేకుండా కేవలం కూలీలకు డబ్బు చెల్లించి నరికి వేసి తరలిస్తూ అక్రమార్జన చేస్తున్నారు. మార్కెట్లో టన్ను రూ. 8 వేల ధర పలుకుతోంది. ఎకరా జామాయిల్ తోటలో 25 నుంచి 30 టన్నుల వరకు కలప లభిస్తుంది. అక్రమార్కులు పైసా పెట్టుబడి లేకుండా కేవలం కూలీలకు ఖర్చుచేసి, కొందరు నాయకులు, అధికారులకు లంచాలు ఎరచూపి ఇష్టానుసారంగా తరలించేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికార్లు స్పందించి అక్షయగోల్డ్ భూముల్లో జామాయిల్ కలప తరలింపును అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యి ఎకరాల్లో అక్షయగోల్డ్ సంస్థ కొనుగోలు చేసిన భూములున్నాయి. వాటిలో అధిక భాగం కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల, వగ్గంపల్లి, మార్కొండాపురం ప్రాంతాల్లో జామాయిల్ తోటలు ఉన్నాయి. 2009లో కొనుగోలు చేసిన ఈ భూముల్లో నాటిన జామాయిల్ మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరిగాయి. 'మాది రాయలసీమ.. కనిగిరిలో మాకు అందరూ తెలుసు' అంటూ.. చెట్లు నరికి వేస్తూ అక్రమంగా తరలించి కలప దొంగలు సొమ్ము చేసుకుంటున్నారు.




# రాజా సాబ్.. మాళవిక అందుకే చేస్తుందట!



కేరళ కుట్టి

మాళవిక మోహనన్ గురించి అందరికీ తెలిసిందే. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ వేట మూవీతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ.. రెండో సినిమా దళపతి విజయ్ తో చేసే ఛాన్స్ కొట్టేసింది. లోకేష్ కనగరాజ్ తీసిన మాస్టర్ మూవీతో చారు పాత్రలో నటించి అందరినీ ఓ రేంజ్ లో మెప్పించింది.ఆ తర్వాత బాలీవుడ్ లోకి వెళ్లిన మాళవిక.. యుద్ధ సహా వివిధ సినిమాల్లో యాక్ట్ చేసి ఆకట్టుకుందనే చెప్పాలి. రీసెంట్ గా పా రంజిత్ దర్శకత్వం వహించిన తంగలాన్ మూవీతో కోలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చిన మాళవిక.. ఆదివాసీ మహిళ ఆరతి రోల్ లో నటించి ఆకట్టుకుంది. సింపుల్ గా చెప్పాలంటే అదరగొట్టేసింది.ఇప్పుడు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉంది మాళవిక. కోలీవుడ్ లో కార్తీ సర్దార్ లో నటిస్తోంది. మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీలో కీలక పాత్రలో కనిపించనుంది. మాలీవుడ్ లో మోహన్ లాల్ మూవీలో నటించనుంది. ఇప్పుడు తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రాజా సాబ్ లో యాక్ట్ చేస్తోంది.కామెడీ అండ్ హారర్ జోనర్ లో మారుతి దర్శకత్వం వహిస్తున్న రాజా సాబ్ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. శరవేగంగా మూవీ షూటింగ్ జరుగుతుండగా.. 2025లోనే రిలీజ్ కానుంది. అయితే సినిమాలో మాళవిక మోహనన్.. ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తున్న విషయం అందరికీ తెలిసిందే.అయితే మాళవిక రాజా సాబ్ చేయడానికి గల కారణాన్ని రీసెంట్ గా వివరించింది. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న రాజా సాబ్ స్పెషల్ మూవీ అని చెప్పిన ఆమె.. సినిమా అంతా తన రోల్ ఉంటుందని చెప్పింది. నార్మల్ గా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ స్క్రీన్ టైమ్ తక్కువగా ఉంటుందని అనింది.కానీ రాజా సాబ్ లో మాత్రం తన రోల్ ప్రారంభం నుంచి చివరి వరకు ఉంటుందని.. అందుకే చేస్తున్నట్లు పేర్కొంది మాళవిక. అదే సమయంలో సినిమాపై మంచి హోప్స్ కూడా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. సూపర్ హిట్ ను అందుకునేందుకు సిద్ధంగా ఉందట. మరి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఆ సినిమా.. ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి హిట్ అవుతుందో.. మాళవిక ఎలా మెప్పిస్తుందో వేచి చూడాలి.




# యంగ్ టైగర్- ప్రశాంత్ నీల్ బడ్జెట్ 500 కోట్లా?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. తొలి షెడ్యూల్ హైదరాబాద్లో జరుగుతోంది. షూట్ లో ఇంకా తారక్ జాయిన్ కాలేదు. ప్రస్తుతం తారక్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. మార్చి లో తారక్ కూడా షూట్ లో జాయిన్ అవుతాడు. ఇది పక్కా ప్రశాంత్ వర్మ మార్క్ లో తెరకెక్కుతోన్న హై ఆక్టేన్ యాక్షన్ కంటెంట్ ఉన్న చిత్రం. ఎన్టీఆర్ మాస్ ఇమేజ్ ని పాన్ ఇండియా కి కనెక్ట్ చేస్తూ రాసుకున్న కథ ఇది. అందుకు తగ్గట్టే ప్రశాంత్ వర్మ పదునైన టెక్నీషియన్లను రంగంలోకి దించుతున్నాడు. కొంత మంది ఫస్ట్ క్లాస్ విదేశీ టెక్నిషియన్లు కూడా సినిమాకి పనిచేస్తున్నట్లు సమాచారం. అలాగే కోట్ల రూపాయాలతో భారీ సెట్లు కూడా నిర్మాణం జరుగుతున్నాయి. సెట్లు కోసం...బ్యాకెండ్ టెక్నికల్ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారుట. మైత్రీ మూవీ మేకర్స్-ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరి ఈ సినిమా బడ్జెట్ పై ఇంతవరకూ ఎక్కడా చర్చకు రాలేదు. తాజాగా ఆ విషయం కూడా లీకైంది. ఈ సినిమాకు ఏకంగా 500 కోట్ల బడ్జెట్ కేటాయించారుట. ఇందులో మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కువ శాతం పెట్టుబడి పెడుతుందిట. మిగతా బడ్జెట్ ఎన్టీఆర్ ఆర్ట్స్ పెడుతు న్నట్లు సమాచారం. కానీ ఎవరెంత పెడుతున్నారు? అన్నది క్లారిటీ లేదు. మైత్రీ మూవీ మేకర్స్ బడ్జెట్ విషయంలో ఎంత మాత్రం ఆలోచించదు. సినిమా కోసం ఎన్నికోట్లైనా ఖర్చు చేసే నిర్మాణ సంస్థ అది.

ఇప్పటికే కొన్ని పాన్ ఇండియా సినిమాలు నిర్మించింది. - పుష్ప 2 - తో ఆసంస్థ భారీగా లాభాలు చూసింది. ఈ నేపథ్యంలో తారక్ సినిమా విషయంలో ఎంత మాత్రం రాజీ పడదు. ఇప్పటికే ఎన్టీఆర్ హీరోగా నటించిన - జనతా గ్యారేజ్ - ను కూడా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన సంగతి తెలిసిందే. - శ్రీమంతుడు - తర్వాత మైత్రీ నిర్మించిన రెండవ సినిమా గ్యారేజ్. - జనతా గ్యారేజ్ - భారీ విజయం సాధించింది. 50 కోట్ల బడ్జెట్లో నిర్మించిన చిత్రం 130 కోట్ల వసూళ్లను సాధించింది. అలా ఎన్టీఆర్ ఆ సంస్థకు ఓ భరసో అందించారు.